ChimataMusic.com

# కలలోని ఊర్వశి.. కలకాని ప్రేయసి..

**చిత్రం: వియ్యాలవారి కయ్యాలు (1979)**

**పాడినవారు: S P బాలు,P సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

ఓ.. కలలోని ఊర్వశి.. కలకాని ప్రేయసి..

వచ్చాను వలపే నీవనీ॥

నీకోసమే వేచివున్నానులే..

నీ కౌగిలే కోరుకున్నానులే॥

ఓ.. అనురాగమాలిక.. అందాల ఏలిక..

వచ్చాను పిలుపే నీదనీ॥

నీకోసమే వేచివున్నానులే..

నీ కౌగిలే కోరుకున్నానులే॥

**చరణం 1:**

నీ సోకులన్నీ కనుసోకగానే.. పులకింతనాలో పలికిందిలేవే..

నిను చూడగానే నిలువెల్లపొంగే.. నను తాకగానే తనువెల్ల వూగే..

నా రాగాలలో డోలలూగాలిలేవే॥

ఓ.. అనురాగమాలిక.. అందాల ఏలిక..

వచ్చాను పిలుపే నీదనీ॥

నీకోసమే వేచివున్నానులే..

నీ కౌగిలే కోరుకున్నానులే॥

## చరణం 2:

జత చేరగానే జడివాన కురిసే.. జడివానలోనే ముడికాస్త బిగిసే..

నీ గుండెలోనే తలదాచుకోనీ.. నీ ఎండలోనే తడి ఆర్చుకోనీ..

ఈ వానల్లో వలపంత వరదల్లె పొంగే॥

ఓ.. కలలోని ఊర్వశి.. కలకాని ప్రేయసి..

వచ్చాను వలపే నీవనీ.. ఆహా అహా హాహాహా..

నీకోసమే వేచివున్నానులే..

నీ కౌగిలే కోరుకున్నానులే॥